నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు

దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, పూంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. 60,00,000

యిస్యూచేయబడి చందాచేయబడిన మూలధనము (30-6-43) రు. 27,57,836

చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,836

రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800

మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/-లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎ. గోపాలఅయ్యర్, కార్యదర్శి.

నేను ఉబ్బసపు రోగిగా వున్నానా?

నమ్మండి, నేనూ ఒకప్పుడు ఉబ్బసపు రోగినే. మిమ్మల్ని ఉబ్బసం బాధిస్తుంటే నిస్పృహచెందకండి. మీరు సరైన మందు తీసుకొనక పోవచ్చును.

"శ్వాస-హరి" ఉబ్బసానికి డాక్టర్లు ఆమోదించిన ఔషధం—అది అసలు మూలకారణం నిర్మూలించి దాని చిహ్నాలు కూడా లేకుండా చేయునట్టి పరిపూర్ణ చికిత్స. మొట్టమొదటి మోతాదు గొంతులో నుసను పోగొట్టును. సుఖంగా నిద్రపట్టును. అన్నహితవుకలుగును. జీర్ణశక్తి బాగుపడును. క్రమేణ మీరు పునరారోగ్యవంతులగుదురు. మీ ఊపిరితిత్తులకు బలంపట్టి ఉబ్బసం శాశ్వతంగా మటుమాయ మౌతుంది.

3 బా॥ వెల రు 3/-, 6 బా॥ రు 5-8/-, 12 బా॥ రు 10/-లు నుంచి కెమిస్టులందరివద్ద దొరకును.

మద్రాసు స్టాకిస్టులు:—(1) ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ, గోవిందప్పనాయక్‌పేట్, (2) శ్రీ కృష్ణాప్రదర్శు, కంబుచెట్టి వీధి, మద్రాసు. (3) అప్పా అండ్ కో., వైనాలబారు.

మాన్యుఫాక్చరర్లు:-

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్లాపూరు.

PUROHIT SHWAS-HARI

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

దేశసంపదల అభివృద్ధి

రాయలసీమ యువకులకు రామమూర్తిగారి హితము

(మా విలేఖరుల వద్దనుండి)

అనంతపురం, అక్టోబరు 26:—

శ్రీ యస్. వి. రామమూర్తి ఐ.సి.ఎస్ (మద్రాసుప్రభుత్వ సలహాదారు) నిన్నసాయంకాలము రాయలసీమ కళాశాలయందు విద్యార్థుల సమావేశమున ఉపన్యసించిరి. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ కె. పి. జి. మీనన్ గారు అధ్యక్షతవహించిరి.

శ్రీరామమూర్తిపంతులుగారు ప్రసంగించుచు తమ విద్యార్థిదశలో ఉన్నతవిద్యకు ఇంతమంది చొరబడలేదనియు, అందువల్ల వారికి జీవన అవకాశములు సులభముగా లభించుచుండెననియు, ఇప్పుడట్లుగాక, ఉన్నత విద్యావ్యాప్తి ఎక్కువై జీవనోపాయములు అనేకములు కల్పింపవలసివచ్చిన దనియు, అందువల్ల విద్యార్థులు అట్టి వసతులు కల్పించునట్టి వ్యవసాయ, పారిశ్రామికాది విద్యావ్యాసంగములలో ఉత్తీర్ణులగుట ఉత్తమమనియు ఉపదేశించిరి. రాయలసీమ ఆర్థికముగా చాలా వెనుకబడినదనియు, తుంగభద్రా ప్రాజెక్టు మొదలగు నీటివసతులు పరిపూర్తియగువరకు ఈ జిల్లాలకు ముక్తిలేదనియు చెప్పుచు దాని నిర్మాణమునకు అనేక ప్రభుత్వములతో సంప్రదించి తీర్మానించి పూనుకొనవలసి యుండుట చేకొంత ఆలస్యము తప్పదనియు ఇదిగాక మరికొన్ని చిక్కులుకూడ ఉన్నవనియు ప్రభుత్వమువారు ఈ జిల్లాలను బాగుచేయుటకు సంపూర్ణ సానుభూతి గలిగియున్నారనియు నుడివిరి.

ప్రసంగసమయమున రామమూర్తిగారు మన రాష్ట్రమును మూడుభాగములుగా విభజించవచ్చుననియు, దక్షిణ ప్రాంతము కావేరి నీటిని నూటికి 90 పార్లు ఉపయోగించి చాల వృద్ధిచెందినదనియు, ఉత్తరసర్కారులో అనకట్టలు కట్టుటచే కొంతకొంత బాగుపడినదనియు, మిగిలిన ఈ రాయలసీమ జిల్లాలు మొట్టి అభివృద్ధిలో లేక చాల హీనదశలో నున్నదనియు చెప్పిరి.

అమెరికా అనేక శతాబ్దములుగా పారిశ్రామిక అభివృద్ధికి పూనుకొని అత్యున్నతికి వచ్చినదనియు, అట్టి అవకాశములు మన భారతదేశమునకూడ లేకపోలేదు గాని వాటికి పూనుకొనవలసినదే అవసరమనియు నుడివిరి.

దేశాభివృద్ధికి మనుష్యశక్తి, సహజదేశసంపదలు రెండును పేక పడుసులవలె అన్యోన్య సంబంధముతో ఆవశ్యకమనియు, యవి కలందరదేశీయసంపదలను చక్కగా ఉపయోగించుకొను శక్తిని సంపాదించుట అత్యవసరమనియు తెలిపిరి.

శ్రీ యం. మంగేశరావుగారు, కళాశాలాధ్యాపకులు రామమూర్తిగారికి వందనము సమర్పించిరి.

శ్రీ॥ శ్రీ॥ డా. యస్.ఆర్. శ్రీరసాగరుగారు

బెజవాడ, అక్టోబరు 27:—

బెజవాడ పట్టణమున కంప్లీ డాక్టరుగా ప్రసిద్ధిబడసిన డా॥ యస్. ఆర్. శ్రీరసాగరుగారు నేటియుదయమున వారి స్వగృహమున స్వర్గస్థులైరి. వారికి 82 సం॥ లైనవనక్కని ఆరోగ్యమును, దేహసౌష్ఠవమును కలిగియుండి నేత్రవైద్యమును చేయుచుండిరి. గడచిన రెండేబది సంవత్సరములుండి అనేకవందల బీదజనులకు ఉచితముగా నేత్రచికిత్సచేసిరి.

నిడదవోలు పంచాయతీబోర్డు

నిడదవోలు, అక్టోబరు 27:—

నిన్న ఉదయం స్థానిక పంచాయతీబోర్డు అధ్యక్షు ఎన్నికలు జరిగినవి. జిల్లా పంచాయతీ ఆఫీసరుగారు ఎన్నికలు జరిపిరి. సభ్యులందరు ఏకగ్రీవముగా జనాబ్ మస్తీ ఫకీర్ మహమ్మదు సాహెబుగారిని అధ్యక్షునిగా ఎన్నుకొనిరి.

అనంతపురములో రామమూర్తిగారు

ఆహారధాన్య పరిస్థితినిగురించి వ్రముఖులతో సంభాషణ

(మా విలేఖరులవద్దనుండి)

అనంతపురము, అక్టోబరు 26:—

మద్రాసు గవర్నమెంటు సలహాదారు శ్రీ. యస్. వి. రామమూర్తి సి. ఐ. ఇ; ఐ. సి. యస్. గారు, బళ్లారి ఆంధ్రసభలనుగించుకొని నిన్న ఇచటికి వచ్చిరి. వారి ఆగమనమును పురస్కరించుకొని జిల్లా కలెక్టరు, వారి పర్సనల్ అసిస్టెంటు, కోఆపరేటివ్ డిప్యూటిరిజిస్ట్రారు, శ్రీ దొంతి భీమయ్యశెట్టి, శ్రీ యం. మల్లిఖార్జున ఎం. ఎ. బి యల్. ఖాన్ సాహెబు హమీదుద్దీన్ సాహెబుగారును సమావేశమై వారితో ఆహారధాన్య సరఫరాలను గురించియును రాయలసీమ ఆర్థిక అభివృద్ధిని గురించియును ప్రసంగించిరి.

బియ్యం మంచిదికాదు

అనంతపురమునకు వచ్చుచున్న బియ్యము మంచిరకము కాదనియు, ఎక్కువ ధర గలిగినదనియు, అందువల్ల సుమారు నూటకు రెండురూపాయల వంతున హెచ్చి బీదలు కొనుటకు కష్టమగుచున్న దనియు తెలియచేయబడెను.

శ్రీ రామమూర్తిగారు సమాధానమిచ్చుచు ఇట్లు చెప్పిరి:—

బియ్యపు రకమును గురించి ఇకమీద తొందరపడనవసరముండదు ప్రభుత్వమువారు ఒక "ఫుడ్ ఇన్‌స్పెక్టర్"ను నియమించియున్నారు. వర్తకులను, స్టాక్సువారును సరకును కొనునపుడు వారి సలహా తీసుకొని మంచిరకమును మాత్రమే కొనవచ్చును. వారికి మంచి రకము దొరకనిచో గ్రెయిన్ పర్చేసింగ్ ఆఫీసరుగారి సహాయము బడయవచ్చును."

ధరలు

ధర విషయములో ఇతర రాష్ట్రములతో పోల్చి చూచినప్పుడు మన రాజధానిలో నిర్ణయింపబడిన ధర చాల తక్కువనియే చెప్పవచ్చును అనిరి.

ఈ ప్రాంతప్రజలు నిరుపేదలగుటచే ఇతర ప్రాంతములతో పరిపోల్చుట తగదనిరి. తెలుపుగా ప్రభుత్వమువారు మణుపుకునాలు ధాన్యాల వంతున తగ్గింప యోచించుచున్నారనియు, అంతకంటే తగ్గింప వీలుండదనియు తెలిపిరి.

రామమూర్తిగారు ఇచట అమ్మచుండు బియ్యపురకములను చూచుటకై స్వదేశీ కోఆపరేటివు స్టోర్సుకు వెళ్ళి చూచివచ్చిరి.

విద్యుచ్ఛక్తి సప్లయి

ఆర్థికాభివృద్ధి కనుకూలమగు వసతులను గురించి మైసూరునుండి విద్యుచ్ఛక్తిని తెప్పించి వ్యవసాయిక పారిశ్రామిక అభివృద్ధి కల్గింపవచ్చునియు, పెన్నారు కుముద్వతీ ప్రాజెక్టు నిర్మాణమునకు పూనుకొనవలెననియు కోరబడెను.

విద్యుచ్ఛక్తి విషయము యుద్ధానంతరం యోచింపబడుననియు, పెన్నారు కుముద్వతీ ప్రాజెక్టు విషయము ప్రభుత్వంవారు యోచించుచున్నారనియు చెప్పిరి.

సమావేశానంతరం రామమూర్తిగారు టెక్నికల్ ట్రైనింగు సెంటరు సందర్శించిరి. శ్రీ వి. రామకృష్ణ ఐ. సి. ఎస్. గారు కూడ అచట ఉండిరి. పిమ్మట సూపరింటెండింగ్ ఇంజనీయర్ జాక్సన్ గారికి ఇంటర్ వ్యూ ఇవ్వబడెను.

కైకలూరు తాలూకాలో వనిపైకుళ్ళం

బందరు, అక్టోబరు 26:—

కైకలూరు తాలూకాలో ఘనూరు 4 పేర్ల ఎకరముల వరిపైరు ప్రస్తుతము "కోడు" అను వ్యాధిచే చచ్చిపోయినదనియు అచ్చట రైతులు వ్యవసాయశాఖవారికి, ఎటమాలజికిపార్టుమెంటువారికి తెలుపగా ప్రస్తుతము ఈ జాడ్యమునకు చేయతగినపని లేదనియు, ముందుసంవత్సరము ఈ తెగులు రాకుండ చేయుటకు ప్రయత్నములు చేయాల్సివున్నదని పైరును తనిఖీచేసి జవాబిచ్చిరని తెలియుచున్నది. కోడుజాడ్యమువల్ల వరి యొక్క కంకిపేయదు. నష్టము అపారము: రైతులు ఆందోళన పడుచున్నారు.

రాజమహేంద్రవరంలో శ్రీ ధన్వంతరిజయంతి

రాజమండ్రి, అక్టోబరు 26:—

శ్రీ ధన్వంతరి సమాజమువారిచే ఉదయం శ్రీ ధన్వంతరి వ్రతమును, సాయంత్రం ఊరేగింపు ఉత్సవము అనంతరం శ్రీ రామకృష్ణ సేవాసమితిలో శ్రీ చిద్భవానందేంద్ర సరస్వతీ స్వాములవారి ఆధిపత్యమున మహౌషధయాగ జరుపబడినవి. ఇందు శ్రీ కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు, ఆయుర్వేదాచార్య చావలి రామమూర్తిశాస్త్రిగారు, పండిత అయిలూవరపు వెంకటశాస్త్రిగారు, శ్రీమతి కవయిత్రి పులనర్తి కమలా రతీజీవిగారు, శ్రీ డాక్టరు పొన్నాడ వెంకటాద్రిగార్లు ఉపన్యసించిరి.

జమ్మలమడుగులో ఉన్నత పాఠశాల

శ్రీ పతంగే రామన్నరావుగారి భూరివిరాళము

(మా విలేఖరులవద్దనుండి)

కడప, అక్టోబరు 27:—

రావుసాహెబు పి. రాఘవ రెడ్డిగారి అధ్యక్షతక్రింద నేడు సమావేశమైన అవసర జిల్లాబోర్డు సమావేశములో ప్రస్తుత జమ్మలమడుగులో నుండు బోర్డుమధ్యమ పాఠశాలను ఈ సంవత్సరమునుండి ఉన్నత పాఠశాలగా మార్చి ఇదే సంవత్సరము నాల్గవఫారము పెట్టవలెననియు, ఆ పాఠశాలను తన పేరట శ్రీ పతంగే రామన్న బోర్డు ఉన్నతపాఠశాల యని పేరు పెట్టవలెననియు కోరుచు జమ్మలమడుగు వాస్తవ్యులగు శ్రీ పతంగే రామన్నరావుగారు ఒసగిన రు 10,000/- ధూరివిరాళమును జిల్లాబోర్డువారు కృతజ్ఞతతో స్వీకరించి విద్యాశాఖాధికారులు వెంటనే జమ్మలమడుగులో నాల్గవ ఫారము పెట్టుటకు అనుమతి ఇవ్వవలెనని కోరుచు తీర్మానించిరి.

తరువాత అనంతపురం జిల్లాబోర్డువారు తలంచిన కేంద్ర ఆయుర్వేద వైద్యశాల స్థాపనవిషయమై జిల్లాబోర్డువారు తమ అభిప్రాయమును తెలిపిరి.

జిల్లాబోర్డు సిబ్బందికి సెలకు రు 5/- కఱువుబత్తా ఇచ్చుటకును, అది 90/- రూపాయిల జీతములకు పొందు ఉద్యోగులందరికిని కూడ ఇచ్చుటకును తీర్మానింపబడెను.

కడపకు బియ్యంసప్లయి

కడప, అక్టోబరు 25:—

ఇతర ప్రదేశములనుండి ఈజిల్లాకు దిగుమతి కావలసిన బియ్యము రైల్వే రాకపోకలకు అంతరాయము కలిగి, పశ్చిమములో దిగుమతి కానందువలన ఇదివరలో దిగుమతిఅయిన తక్కరకమయిన బియ్యము ఈ పట్టణములో రేషన్ కార్డు గలవారికి విక్రయమునకై విడుదల చేయబడెను. అయినను ఈ తక్కరకమయిన బియ్యము ప్రజలకు నిర్బంధముగా ఇవ్వకూడదని హోలుసేలు కో-ఆపరేటివ్ స్టోర్సు ప్రెసిడెంటుగారికి స్పష్టముగా తెలుపబడెను. 21 తేదినాడు మంచిరకమైన బియ్యము దిగుమతి అయినందున ఆ తేదినుండి మంచిబియ్యమే ఈపట్టణములో విక్రయమునకు విడుదలచేయబడెను. ఈ పట్టణములో ప్రస్తుతము 340 సంచుల బియ్యము కలదు. రాయచోటి తాలూకా నుండి 120 పుట్ల బియ్యము కడపకు ఇప్పుడే తెప్పింపబడెను. త్వరలోనే 2 వాగనులబియ్యము కాపీపల్లెగూడెమునుండి దిగుమతి కాబడునని ఆశించుచున్నట్లు జిల్లా కలెక్టరు డబ్ల్యు. హెచ్. మిచ్చిల్‌గారు తెలుపుచున్నారు.

బందరు విద్యార్థుల సభ

బందరు, అక్టోబరు 25:—

బందరుపట్టణ విద్యార్థి సంఘము వారు రామానాయుడు పేటలోని రెడ్డి లాడ్జిలో శ్రీ కార్ల రామారావుగారి అధ్యక్షతన సమావేశమై, యీ దినున తీర్మానములను ఆమోదించిరి. (1) గాంధీజీని, యితర రాజకీయ ఖైదీలను వెంటనే వదలిపెట్టి సెంటరులో జాతీయ ప్రభుత్వము నెలకొల్పవలెనని వైస్రాయిగార్ని కోరిరి. (2) పశ్చిమగోదావరి జిల్లాలో ఫాసిస్టు వ్యతిరేక ప్రచారము జరుపుచున్న విద్యార్థుల సంఘములను నిషేధించినందులకు అసమ్మతి తెలుపుచూ, ఈ సందర్భమున భీమవరం తాలూకాలో అరెస్టుచేయబడిన విద్యార్థులను వదలవలెననియు, ఆంటీ ఫాసిస్టు ప్రచారము చేయు విద్యార్థుల సంఘాలపై విధించిన నిషేధమును తొలగించవలెనని ఆ జిల్లా మేజస్ట్రేటుగార్ని కోరిరి (3) విద్యార్థులకు ప్రత్యేకముగా కిరోసిన్ సేర్పాటుచేసి కిర్సనాయిలు, కాగితములు సప్లయి చేయుటకు కృష్ణాజిల్లా కలెక్టరుగారు ఏర్పాటు చేయాలని కోరిరి.

వస్త్రాల రవానా కంట్రోలు-ఆంధ్రవాణిజ్య సంఘం సూచన

మదరాసు, అక్టోబరు 29:—

రైళ్లలో వస్త్రాల రవానా కంట్రోలు అర్డరునుగూర్చి ఆంధ్రవాణిజ్య సంఘంవారి టెక్స్టైలు కమిటివారికి యిట్లు వ్రాసిరి:- బొంబాయి రాష్ట్రం ఎట్లు అదనపురాష్ట్రంగానుండో మదరాసు నగరాన్నికూడ అట్లే యెంచాలి. ఎందుకంటే, జిల్లాలలో వర్తకులకు బొంబాయి వర్తకులతో ఖాతాలుండవు. సరకు ముందు మదరాసువచ్చి, తరువాత జిల్లాలకు పోవును, అట్లే కోయంబతూరు, మధుర, బెజవాడ మార్కెటులనుండి జిల్లాలలో యితర ప్రాంతాలకు సరకు పోవును. కావున ద. ఇ. రైల్వేలోను, ఎం. ఎస్. ఎం. రైలులోను బెంగుళూరు రాయచూరులవరకును, బి. ఎన్. ఆర్‌లో ఒరిస్సా సరిహద్దులవరకు వస్త్రాలు రైలుపై ఎగుమతికి అనుమతిచ్చుట అవసరం.

వర్తకుల మహాసభ

ఆంధ్ర వాణిజ్యసంఘంవారు మదరాసులో జనవరియందు వర్తకులు ఉత్పత్తిదారుల మహాసభ జరుప నిశ్చయించిరి. ఆంధ్ర చిత్రకళ, పరిశ్రమల ప్రదర్శనంగూడ జరుగును.

ఇది ఔషధము కాదు. దేవతల వరప్రసాదము.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికీ దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్, ఢిల్లీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ శాహూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫా మహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణ్," యిటీవల ప్రకటించిరి. ఒక మహిళల్లో వాడు క్వల్లతి కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పారబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. కర్మాజీ ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్పుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశ కెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపార, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రమరగైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాంజాక్ విల్లా (మద్రాసు) మహాశక్తిదాతవాడువల్ల నాటుమందులలో తనకుగల ఆసక్తి మక్కువ పోయినదని తొకము 12 పాలీలు హెచ్చివనియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాబర్టు, బాల్మాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలి యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్‌గారు ప్రకటించిన దీనితో సమానమైన ఔషధము లేదని వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. హెచ్. కుషీమహమ్మద్, రాజా బహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను తమోళ్ళపాగడియున్నారు. దాని ప్రక్రియ మా పేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరు కాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 గు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్లనాళి, 1½ మూమ భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పినూరి 5 రోజుల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం హరతాళవర్కు, 1½ మూమ భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పై పరలెన పుటము వేయవలెను. మూడవసారి ఒకతులని శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మామచేర్చి నూరి నాల్గవసారి ఒక తు॥ స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర్ భీమసేని మామచేర్చి పుటము వేయవలెను. మరల పై నాల్గుదిగ్విజయములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మెత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరికిసరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పెనముమీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒక కుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన పెనుక తీసిఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసినగానగోరువారు రు 0-1-8 పోస్టు బిళ్లలు పంపుడు. 30 మాతాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)
H. O. Shahjahanpur.

Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Booli, Delhi

మా ఔషధము పోలిన ఇతర నకలు మందులకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు 3 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

తగ్గింపబడిన ధరలు!

పొయ్యి ఇటుకలు, టి.వి.యస్. ప్రొడ్యూసర్ గాస్ ప్లాంట్లకు కావలసిన యితర పరికరముల ధరలు తగ్గింపబడినవి.

టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్,
మధురై మదరాస్

అ్యారోకా-వీట్

స్త్రీల జననేంద్రియాలకు అపోషణగానుండాన్నిచ్చు ఈదివ్యౌషధము అమూల్యమైన ఓషధులచే తయారు చేయబడినది. గర్భస్రావం, స్త్రీల గ్రంథుల బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు బాగుగా పనిచేయును. మాత్రాశయరోగాలకుఔషధరాజము. (3)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210 - Calcutta
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

RANIPEN

RANIPEN

KALES SALES ASSOCIATION
FORT BOMBAY

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

మన ఆంధ్రు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునే యిది సంపూర్ణభక్తివిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. శాలిఖోజైండు. రు 6/- మాండేపంపి రైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకమంపెదము. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

ప్రజలకు లివర్ బ్రదర్సు వారి సందేశము నెం. 2 రు.

ఖరీదు గల—

బట్టలను జాగ్రత్తగా వాడండి

ఈ మధ్య జత దోవతుల ధర రూ. 3-8 నుంచి రూ. 12-0 వరకు పెరిగిన విషయము వార్తాపత్రికలద్వారా మనము తెలిసికొంటిమి. గాని తొందరలో బట్టల ధరలు తగ్గేసూచనలు కనబడుచున్నప్పటికిన్ని, ముఖ్యమైన బట్టల ధరలు యింకావాలా యొక్కువగానే వున్నవి. కనుక యిప్పుడు బట్టలు కొనే విషయములో చాల జాగ్రత్తగా వుండవలసిన అగత్యము కలిగినది. బట్టలు తొందరగా చిరుగుటకు కారణం యేమంటే, బట్టలను పూర్వపుపద్ధతిగా బండకు వేసి బాదే చాకలివాళ్లకు వెయ్యటం, వాళ్లు బండకువేసి బాది యే ద్రావకంలోనో ముంచటం. ఇప్పుడు ఆ పద్ధతులన్నియు వెంటనే మాని, చాకలివాళ్లు బట్టలను చెడగొట్టకుండా వుండే మార్గము, డబ్బు తక్కువయ్యే మార్గము, అవలంబించేటట్టు చూడాలి.

మొద్దుగా వుండే బట్టలకు

సన్‌లైటు సబ్బుతో బాగా రుద్దినట్లయితే మొద్దుగా వుండే బట్టలపై వుండే మురికి అంతయు పోయి బట్టలు శుభ్రపడును. బట్టలు ఎక్కువ మురికితో నిండివుంటే సబ్బుకూడా ఎక్కువగా మురికి వున్న చోటంతా బాగా రుద్దవలెను.

మీ యొక్క మొద్దు గుడ్డలను బాగా తడపండి. మురికి ఎక్కడ ఎక్కువగా వుంటే అక్కడ బాగా సన్‌లైటు సబ్బుతో రుద్దండి. సబ్బు బట్టఅంతటికి అంట నివ్వండి. తరువాత బాగా విడవండి. ఇదే ముఖ్యంగా పుతికే విధానము. మరీ మురికిగావుండే బట్టలను సబ్బుతోరుద్ది వుడకపెట్టవచ్చును. తరువాత అవసరమైతే నీటిమందు తగిలించవచ్చునుగాని బండకువేసి బాదటంగాని ద్రావకంలోవేసి కాచటంగాని చేయకూడదు.

మృదువైనబట్టలకు

మృదువైనటువంటివన్నీ, ఖరీదు కలిగి నటువంటివన్నీ బట్టలను శుభ్రపరచుటలో మిక్కిలి జాగ్రత్తగా వుండవలెను. ఒక టేబిల్‌పిండా చన్నీళ్లు వుంచి అందులో గుప్పెడు లక్సు వెయ్యండి. బాగా నురుగు వచ్చేటట్లు చేయండి. వుతకవలసిన బట్టను నురుగులో తడిపి తరువాత రెండు మూడుసార్లు విడవండి. (లక్సు ప్యాకెట్‌మీదవున్న సంగతులు బాగా తెలిసికొనుడు.)

జాగ్రత్తగా బట్టలను వుతికిన డబ్బు ఆదా చేయవచ్చును

బట్టలను శుభ్రపరచుటకు వివరించిన యీ మంచి మార్గములను చాకలివాళ్ళు అవలంబించే రాతికేసి బాదేపద్ధతిని సరిపోల్చి చూడండి. మంచి సబ్బును సరియైన విధముగా వుపయోగించినయెడల తప్పక డబ్బు ఆదా కాగలదు.

లివర్ బ్రదర్సు — మంచి సబ్బులు తయారుచేయుదురు

సన్‌లైటు • లైఫ్‌బాయి • లక్సు టాయిలెట్ • లక్సు లైఫ్‌బాయి టాయిలెట్ • సిమ్ • మంకీ బ్రాండ్



రాత్రి, పగలు అనేమాటలేదు. ఎప్పుడైనాసరే

సారిడాన్

అన్ని నొప్పులను 10 నిముషములలో అంతమొందించును.

బిడ్డలకు శ్రేష్ఠమైన ఆహారాన్ని యిప్పటికీ చౌకధరకు మీరు కొనవచ్చును

Sunshine Glaxo

ఉష్ణదేశాలలో బిడ్డలకు సన్‌షైన్ గ్లాక్సో మంచి ఆహారము. వేడి శీతోష్ణస్థితిలోనైనా బిడ్డలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పాలు, పండు దార వేసి ఆక్కర్లేదు. చేన్నీళ్లలో ఒక్కక్షణములో తయారు చేయవచ్చు. మీబిడ్డ గ్లాక్సోతో పెరుగును.

అన్ని మందులలో దొరుకును.

G2.



కత్తిపోట్లవలె నొప్పులు

ఏపని చేయుటకును అశక్తతను కలిగించి రాత్రిళ్లు నిద్రపట్టనీయక బాధించి కత్తిపోట్లవలె బాధను కలిగించు ఆ నొప్పులకు లిటిల్సు ఓరియంటల్ బామును వాడినంతనే మాయమగును.

తలనొప్పి, నడుమునొప్పి, చెవిపోటు, పండ్లపోటు, కీళ్లనొప్పులు మొదలైనవి, యీ దివ్యౌషధముతో నివారణ కాగలవు. ఈ ఔషధము అద్వితీయమైనది. ఒకమారుపయోగించిన ఎల్లకాలము ఉపయోగించుట కుత్సహించెదరు. No. 1

లిటిల్స్ ఓరియంటల్ బామ్



Local Agents:—
THE GENERAL ELECTRIC Co. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras,
& at Bangalore, Coimbatore & Hyderabad.

(657) స్టార్టు చేయుటకు & లైటుకు

దాని ఖరీదుకు వంద రెట్లెక్కువ విలువగలది!

రీగల్ వండర్ స్టోన్

సాటిలేని బ్లేడు షార్పెనర్!

వి. కె. డి ఎస్, జయసూర్య, గనపాల సంస్థానం, యతియంతోట (సింహళం) యిట్లా వ్రాస్తున్నారు:—

"మీ రీగల్ వండర్ స్టోన్, బ్లేడులకు పదును పెట్టుకొనుటకు వాడితిని. బ్లేడులు దొరకటమే కష్టంగావున్న ఈ సమయంలో అది దాని ఖరీదుకు వంద రెట్లెక్కువ విలువ గలదని గ్రహించితిని. కాబట్టి మీ వండర్ స్టోనును నామిత్రులకు సిఫార్సు చేయుటానికి నాకు సందేహ మేమియూ లేదు. ఇంకా రెండు రాళ్లకు యిందుతో డబ్బు నుంపుచుంటిని. వాటిని ఈ దిగువ రెండు అడ్రసులకు పంపవలెను. (సం.) జయసూర్య.

2½" చిన్నరాయి 1 కి రూ. 0-8-0 3" పెద్దరాయి 1 కి రూ. 1-0-0
(3 రాళ్లవరకు పోస్టేజి రు 0-8-0లు అధికం)

మంగలికత్తుల రీగల్ వండర్ స్టోను (4" × 1½") 1 కి రూ. 1-8-0 (పోస్టేజి అధికం)

REGAL AGENCIES, P. B. No. 3, VELLORE.

నాణ్యమునకు సాటిలేని

దీర్ఘ కాలము మన్న గలనాణ్యమైనబట్టలు

అరవింద్ వస్త్రములు.

చీరెలు, ధోవతులు, షర్టింగులు, ట్వీల్లులు, క్రేప్పు, పాప్లిన్లు, నెయిన్‌సూక్సు, లాన్సు, మల్లులు, డోరియాలు, వాయిల్సు మొదలైనవి.

ప్రతి థానంలోనూ బట్టముక్క ఈ మార్కు చూడండి

అరవింద్ మిల్సు లిమిటెడ్, అహమ్మదాబాదు

అన్ని చోట్ల దొరకును

AV. 2

DOCTORS RECOMMEND

BLOOD-VITA

FOR ALL RUN-DOWN AND WASTING DISEASES

ADHYAKSHA MATHUR BABU'S
MEDICAL RESEARCH LABORATORY
P. 43 CENTRAL AVENUE, CAL.

8 ఔ॥ బుడ్డి 1-కి రూ. 2-4, 16 ఔ॥ బుడ్డి 1-కి రు. 3-8 చొ॥న అన్నిచోట్ల దొరకును.

ఉత్తమ నాటకముల రచన ప్రదర్శనము

ఆంధ్రనాటక కళాపరిషత్తు వారు చేయవలసినపని

బళ్లారి సమావేశంలో శ్రీ వుయ్యూరు కుమారరాజావారి అధ్యక్ష ప్రసంగం

బళ్లారి, అక్టోబరు 26:—

బళ్లారిలో ఆంధ్ర మహాసభ సందర్భమున సమావేశ పరుపబడిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు సమావేశంలో శ్రీ బెజవాడ రామచంద్రాగారు రాజాలనందున వారి స్థానమున అధ్యక్షతవహించిన శ్రీ వుయ్యూరు కుమార రాజవారి అధ్యక్షోపన్యాసము ఈ క్రింద ప్రకటింపబడినది:—

"నాటకాంతమ్, సాహిత్యమ్" అని సాహిత్యము నాటకముతో అంతమగుచున్నది. అనగా సాహిత్యమునకు ఉత్తమస్థితి నాటకమ్ అని తాత్పర్యము. "కావ్యేషు నాటకమ్ రమ్యమ్" అనే వాక్యమువల్ల కూడా ఈ అర్థమే ద్యోతక మౌతున్నది. నాటకముయొక్క గౌరవము ఇటువంటిది.

ఒక కావ్యమునకు చక్కని భావము, చక్కని భాష ఉండవలెను. ఒక చిత్రమునకు చక్కని సాదృశ్యము, లావణ్య యోజనము, చైతన్యము ఉండవలెనును నాట్యమునకు శరీరము స్వాధీనముగానుండవలెను. దీనికి గాత్రముగాని, భాషాపరిజ్ఞానముగాని లేకున్నను లోపము కాదు. నాటకములో కావ్యగుణములు చిత్రగుణములు నాట్యగుణములు రాశీభూతమై యేకీభావము నందుచున్నవి. కవిత్వము, గానము, నాట్యము, చిత్రలేఖనము ఇవి యన్నియు నాటకమునకు అవశ్యమైనవియే.

నాటకము దృశ్యమనీ శ్రవ్యమనీ రెండు విధాలు. కొన్ని నాటకములు కవిత్వప్రధానములై మాత్రమే భాసించును. మరికొన్ని రంగప్రదర్శనయోగ్యములు, దృశ్యశ్రవ్యగుణములు రెండుగల ఉత్తమనాటకములు లేకపోలేదు. సంస్కృతమున కాళిదాసు రచించిన శాకుంతలము, భవభూతి రచించిన ఉత్తరరామచరితమున్నూ అట్టి ఉత్తమ నాటకములే. వీని యందలి కవితాగుణము చే మోహితులైనవారు ప్రపంచము దంతటను గలరు.

భావప్రకటన

నాటకములో ప్రధానమైన విషయము భావప్రకటనము. అవస్థలను అనుకరించుట. వాచిక, ఆంగిక, ఆహార్యాద్యభినయములు దీనికి ముఖ్యములు, వీనితోపాటు యీ ఆభినయమున ఆత్మ ప్రతిఫలింపవలెను. అప్పుడే భావాభినయము రక్తికట్టును. "రా" అక్షరిని మనము పిలిచినామనుకొనుడు. ఈ పిలచుట, కోపంగా పిలువవచ్చును. వీడవాని నొకనిని పిలచినట్లు లోకువగా పిలువవచ్చును. ఉదారభావము చూపి, పిలువవచ్చును. మిత్రునొకనిని స్నేహముగా పిలువవచ్చును. లాలనచేయుచు, ఆర్థనిమీలిత నేత్రములతో పిలువవచ్చును మాచితిరా! ఈ "రా" యను నది యెన్నో విధముల ధ్వనివిన్యాసాది భేదములచే నెన్ని విధములుగా పెక్కు అర్థములనిచ్చుచున్నదో! ఇట్లే "దయచేయండి" అనుదానికి "రండి", "పొండి" అని అర్థాలు ప్రకటన చేయవచ్చును. కాబట్టి నటకులు పాత్రపోషణ విషయములన్నియు గమనింపవలసి ఉంటుంది.

కుటుంబ స్త్రీలు పాత్రలు ధరించవలెను

స్త్రీలు స్త్రీపాత్రలు, పురుషులు పురుషపాత్రలు ధరించుట ఉత్తమమని నాటకములు అనుభవమున్నవారెల్లరును అంగీకరించుచున్నారు. ఒక పతివ్రతాపాత్రను ధరించవలెనంటే నిజమగు పతివ్రత ఆ పాత్రను ధరించిన ఎంత బాగుండును! విద్యాధికులైన స్త్రీ పురుషులు నాటక కళాభిమానులైనవారు, నాటకరంగమునకు సినిమారంగమునకు రావలెను. నాడు గాని, యీ కళ నిత్యనూతనములగు సంస్కృతులతో ప్రకాశించుచు సహృదయుల కందరకున్నూ ఉపాదేయము కాజాలదు. స్త్రీలు రంగమున ప్రవేశించుట చేతనే నింద్యులని మాత్ర మెవ్వరును తలపరాదు. శీలమును జాగ్రతగా కాపాడుకొను కులస్త్రీలు రంగమున రాణింపగలరు. శీలమొకటి కాపాడుకొనిన స్త్రీలు కూడ రంగమున నభినయించవచ్చును. వారి సహజలావణ్యము కలవ స్త్రీపాత్రల కొక స్వాభావికత ఏర్పడును. కళ దివ్యముగా వెలుగును. సూర్యకుమారి, ఏణాక్షి రామారావువంటి కుటుంబ స్త్రీలు రంగమునకెక్కి స్త్రీలోకమునకు మార్గము చూపినందుకు మనము వారి నెంతయో అభినందించవలసి ఉన్నది.

నాటక రంగాభివృద్ధి

తెలుగుదేశములో పూర్వము నాటకరంగము ప్రస్తుతమున్న స్థితిలో లేదు యక్షగానములు, వీధినాటకములు, కలాపములు వీనితోనే మన రంగము ప్రారంభము. ధార్వాడ కంపెనీ తెలుగుదేశములో నాటక రచనకున్నూ ప్రదర్శనమునకున్నూ దారి చూపెను. మొదట ఇంగ్లీషు నాటకాలు, సంస్కృత నాటకాలు తెలుగులోనికి పరివర్తనచేసి, ప్రదర్శించుటతో మనవారు ప్రారంభించిరి. నేటి తెలుగు నాటకములు చాల సంస్కృతి బొందినవి. నాటికలు, చిన్న ఏకాంకికలు, రేడియో నాటికలు, ప్రస్తుతము వీనిరూపములు. రేడియోవారు ఈ చిన్న నాటక రచన కెంతయో ప్రోత్సాహ మొసంగుచున్నారు. ఈ నాటకములు యత్కించిత్కాలమునుండి, నేటిరేడియో నాటికలవరకు ప్రజలలో విజ్ఞానాభివృద్ధి కెంతయో తోడ్పడుచున్నవి. వయోజన విద్యా ప్రచారమునకు గాని, పాఠశాలలో చరిత్రాది బోధనలకుగాని, ఈ నాటక పద్ధతి మహాప్రయోజనకారియనుట సత్యము.

నాటక ప్రదర్శనమునకు సర్వాంగ శోభితమైన రంగము మిక్కిలి అవశ్యకము. తెలుగు నాడు అంతయు గాలించినను అట్టి సర్వాంగ శోభితమగు రంగము కానరాదు. సినిమా హాలులలో ప్రదర్శించి సంతోషించవలసినదేగాని మరొక ఆశ్రయము లేదు. నాటక ప్రదర్శనములకు ప్రత్యేకముగా హాల్సు నిర్మింపబడవలెను. నాటక ప్రదర్శనములకు అవశ్యకములగు సర్వాంగములను, పరికరములను దానిలో సిద్ధము చేయవలెను. ఆదర్శప్రాయమగు అట్టి ఉత్తమనాటక ప్రదర్శనశాలలను నిర్మించు ప్రయత్నములు తెలుగునాడు అంతటను జరుగవలెను.

ఉత్తమ నాటకముల రచన, ప్రదర్శనం

పరిషత్తువారు ఉత్తమమైన నాటకములు వ్రాయించిగాని, లేక వ్రాయబడుచున్న నాటకములలో ఉత్తమమైనవానిని యెంచి తీసికొని, వానిని ఉత్తమమైన విధముగా ప్రదర్శించుటకు సిద్ధము చేసి, అక్కడక్కడ ప్రదర్శించుచు నాటకమున్న నిట్లుండవలెనని దృష్టాంతపూర్వకముగా ప్రజలకు, కవులకు చూపుచుండవలెను. నాటకము రెండు గంటల మించకుండా ప్రదర్శించుటకు వీలుగానుండవలెను. కాలవ్యవధి యెక్కువయైనకొలది ప్రేక్షకులు ధరించలేరు.

ఇంకను రంగనిర్మాణమును గురించియు, ఆహార్యాది విషయములను గురించియు శ్రద్ధ వహింపవలసిన దెంతయోగలదు. అవకాశము తక్కువగా నున్నది. మరియొక సందర్భమున నెప్పుడైన మనవిచేయగలను.

అన్నిటికన్న ముఖ్యముగా నేనీసభా ముఖమున మనవిచేసికొనునది దొకటి కలదు. ఆంధ్రనాటకరంగమున మార్తాండునివలె వెలుగుచున్న నాట్యకళాప్రపూర్ణులు శ్రీ రాఘవాచార్యులుగారి జన్మస్థలమగు ఈ బళ్లారిలో నాట్యకళాపరిమర్శిళి, వారి సమ్ముఖముననే జరుగుట సముచితముగా నున్నది. మన కందరకు యెంతో ముదావహమగుకూడ నున్నది. తలచని తలంపుగా, ఇంత విశిష్టమైన, యీ అధ్యక్షపీఠము నాకు దక్కుట భాగ్యముగాక మరే మనుకొనవలెను? అసమాన మగు శ్రీ ఆచార్యులవారి నాట్యకళాప్రజ్ఞకు నమోవాకమ్ము లర్పించుచు, యీ అవకాశము నాకు ప్రసాదించినందున మీకెల్లరకు కృతజ్ఞతాభివందనముల చెల్పుచు ఇంతటితో విరమించి సభా కార్యమునకు, బూనుచున్నాను.

ఎస్టేట్సులాండు ఆక్టు సవరణ

అడ్వైజర్లవద్దకు రైతుసంఘం రాయబారం

మదరాసు, అక్టోబరు 25:—

ది 25-10-43 వ తేదీన శ్రీ కడియాల గోపాలరావు (ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ అధ్యక్షులు) శ్రీ నండూరి ప్రసాదరావు (ప్రధాన కార్యదర్శి) శ్రీమంతోటల జాగభూషణం (సహాయకార్యదర్శి) గార్లు, మదరాసుప్రభుత్వ ప్రథమ అడ్వైజరు సర్ హుడ్ గారిని, రెండవ అడ్వైజరు స్టాన్లీ గారిని, కలుసుకొని (1) ఎస్టేట్సులాండు ఆక్టు సవరణ బిల్లును కొన్ని సవరణలతో వెంటనే అక్టుచేయాలనీ, (2) ప్రభుత్వమే నాన్యాన్ని కొని నిల్వచేయాలనీ, (3) పడ్డకు యిపు డిస్తున్న కంట్రోలు రేటులు బ 1-కి రు. 9-14-0 లు చాలదనీ (4) రైతుసంఘాల కార్యకలాపాలకు కొందరు ఉద్యోగులు కలిగిస్తున్న అభ్యంతరాలను గురించి; (5) రీ సెటిల్‌మెంటు రేట్లు రద్దు చేయాలనీ; మెమొరాండములు యిచ్చి మాట్లాడారు.

దానికి (1) ఎస్టేట్సులాండు ఆక్టు సవరణబిల్లులో కొన్ని సవరణలు చేయబడతాయనీ; (2) రైతుసంఘాల కార్యకలాపాలకు కలిగించబడుతున్న అభ్యంతరాలను గురించి విచారిస్తామనీ; (3) తక్కిన కోరికలన్నీ కూడా సావకాశంగా విచారింతుమనీ, అడ్వయిజర్లిద్దరూ కూడా జవాబులు చెప్పారు.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, అక్టోబరు 28:—

డి. మాకుకురీగారు బళ్ళారి కన్సర్వేటరుగా నియమింపబడిరి.

ఎస్. జోసెఫ్‌రెడ్డిగారు విశాఖపట్నం కలక్టరు పెర్సనలు అసిస్టెంటుగను, మహమ్మదుఖానుసాహెబుగారు చిత్తూరు ట్రెజరీ డిప్టీ కలక్టరుగను మార్చబడిరి.

ఎన్. మేళుపిలింగంచెట్టిగారు కర్నూలు డిప్టీ కలక్టరు గ. ఆర్కాటుకి మార్చబడిరి. వారి స్థానే డి. శ్రీరాములునాయుడుగారు నియమింపబడిరి.

స్థానిక వార్తలు

ఇండియన్ షేన్ అండ్ సోప్సు

మదరాసు, అక్టోబరు 29:—

పైపంఘం యాజమాన్యాన రేపు 80 వ తేదీ సాయం 5-45 గం ఆర్మీనియను వీధియందలి గోకలేపాలులో శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి (గాత్రం) మాస్టరు శంకరన్ (ఫిడేలు) శ్రీ కే. రామనాథన్ (మృదంగం) శ్రీ వీణా నాయకరు (కంజీరా) గార్ల సంగీతప్రదర్శనం జరుగును.

కార్మిక జీవిత వ్యయం

మదరాసు నగరంలో కార్మిక జీవిత వ్యయం సూచన సంఖ్య అక్టోబరు 23 వ తేదీతో అంతమయ్యే వారమునందు 184 గలదు. గతవారం కూడ అంతేయుండెను.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, అక్టోబరు 29:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)	
క్రొత్తరకం పెషిఖ్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	78-0-0 78-12-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం స్టాపులేదు	
ఎక్సుపెల్లర్ (Inclusive of sales tax) Rs.	172-0-0 173-0-0
టిన్నాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి	17-8-9
ఆనూదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	205-0-0
పత్తి	
కాన్పూరు	43-15-8 46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 29 — 1-0 గం

పవరను 1-కి	(బోకు ధర)	55 8-(
పవరను 1-కి	(చిల్లర ధర)	55-12-0
పెట్లా బంగారు	(తులం)	82-0-(
గోల్డు మూసా తు 1-కి		81-4-(
సీమవెండి తులము 100-కి	(రేటు)	125-12 (
వెండి తులం 1-కి		1-4-6

స్వదేశీ మిల్లు నూలు

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు.	అ.	పై.
64/2 నిప్పాన్ చలవరకం	35-8-(		
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు	16-0-(		
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదెరంగు	10-10-(		
60 నెం (5పౌనులు) బూడిదెరంగు	20-2-(		
80 నెం (5 పౌనులు)	28-4-0		

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాపులేద
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	15-6-(
40 నెం కామధేను (10 పౌ)	స్టాపులేదు
40 నెం కొచిన్ (10 పౌను)	,,
60 నెం పయనీరు (5 పౌ)	21-4-(
60 నెం కొతారి	స్టాపులేదు
60 నెం ధనలక్ష్మి (5 పౌ)	20-8-0
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	20-4-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	80-0-(
80 నెం.	28-0-0
100 నెం. పయనీరు ,,	48-0-0
,, ,, ఇతర రకాలు	42-0-(
28 నెం (10 పౌ)	17-12-0
30 నెం ,,	18-6-0
32 నెం ,,	19-6-0

Truthful READY MADE CLOTHES

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్ఠు - సుఖ - చర్మ బొల్లి - ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, జనకుటేరోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (తణుకు) తూ॥గో.

మోహింపచేయు ముఖరాగమునకు

కాంతి టాయిలెట్ సోపు



బావట్ల న్యాయవాది కేసులో హైకోర్టు తీర్పు

మదరాసు, అక్టోబరు 28:—

బావట్లలో న్యాయవాదియైన శ్రీ బూదరాజు లక్ష్మీనారాయణగారిపై తేబడిన పిటిషను విషయములో ప్రధానన్యాయమూర్తి న్యా. లక్ష్మణరావు, కె. ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్లు ఈ నెల 25 వ తేది తీర్పు జెప్పిరి. అడ్వొకేటు జవరలు వాదించుచు, జిల్లాజడ్జి అడ్వొకేటుకు అనుకూలముగనే నిర్ణయ మొసంగిరనిరి. న్యాయమూర్తులు క్రిందికోర్టు నిర్ణయముతో నేకీభవించుచు, పిటిషనరుయొక్క పూర్వప్రవర్తన క్రమమైనదనిన్నీ, న్యాయవాదిపై కేసు రుజువు కాలేదని తలంచి పిటిషనును డిస్మిసు చేసిరి.

శ్రీ వేదాంతం సుబ్రహ్మణ్యం, నేతిసుబ్రహ్మణ్యంగార్లు న్యాయవాదితరపున వాదించిరి.

—

గుంటూరు, అక్టోబరు 26:—

ఆంధ్ర విశ్వవిద్యాలయోద్యోగులు విద్యార్థులు 443-5-0 బెంగాలు సహాయనిధికి వసూలుచేసి పంపిరి.

R.

బియ్యంకొనుటకు "ఇల్లు లేనిమనిషి" యొక్క రేషన్ కార్డును ఉపయోగించినందులకు ఒక గృహస్థు అక్టోబరు 25-వ తేదీ సోమవారం నాడు శిక్షింపబడెను.

"ఇల్లు లేని మనుష్యుల" కార్డును వాడవద్దు అది నేరము.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.

Post Box No. 630. :: Tele: 'OVERMATCH'

మద్రాసులో 4-వ వారము

—— సరస్వతి టాకీస్ లో ——

30—10—43 శనివారంనుండి

"HONEST ROGUE"

(తెలుగు)

రోహిణి, సరళ మొదలైన తారలు నటించిన ఫిలిం.

రోజు 2 ఆటలు సా॥ 5-30 & రా॥ 9-30 గంటలకు.

కావలెను

ఇండియన్ ఆర్మీ మెడికల్ కోర్

ప్యాకర్లు ట్రేయినింగు పొందుటకు 17½ నుంచి 41 సంవత్సరముల లోపు వయస్సుగల పురుషులు కావలెను.

దరఖాస్తుదారులు దేహదారుఢ్యము కలిగియుండి, ఇంగ్లీషు వ్రాయను, చదువను నేర్చియుండవలెను.

ప్రారంభమున జీతము (ట్రేయినింగు పొందునప్పుడు) నెలకు రూ 29-4-0 భోజనము, దుస్తులు, ఉనికి ఉచితము. ట్రేయినింగు అయిన అనంతరము, నెలకు దాదాపు రూ. 48/- లు నుండి రూ. 76/- ల వరకు యివ్వబడును. భోజనము, దుస్తులు, ఉనికికూడ ఉచితంగా యివ్వబడును.

మీ దాపుననున్న దిగువ టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసులకు వ్రాసుకొనుడు.

బెంగుళూరు, మద్రాసు, బెజవాడ.

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్య "లివర్ క్యూర్"

నోటీసు

మా వైద్యుడు యీ దిగువ పట్టణములకు విచ్చేయును. పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులన్నిటిని గురించి, ఆయాస్థలములందు ఆయా తేదీలలో ఉదయం గం. 9 నుంచి గం. 11-30 వరకు, మధ్యాహ్నం గం. 3-30 నుంచి సాయంకాలం గం. 6 లవరకు వారితో సంప్రదింపవచ్చును.

స్థలము	తేదీ	చిరునామా
ఏలూరు	అక్టో 30, 31	మోతేవారి సత్రం.
తాడేపల్లిగూడెం	నవంబరు 1	ట్రావెలర్సు బంగళా.
నిడదవోలు	నవంబరు 2	స్టేషనుదగ్గర సత్రం.
కొవ్వూరు	నవంబరు 3	మన్యం వెంకటరత్నం అండ్ సన్సు.
రాజమండ్రి	నవంబరు 4, 5	మెసర్సు ఈశ్వరదాస్ అండ్ కో.
కాకినాడ	నవంబరు 7, 8	రామకృష్ణ లంచ్ హోం.
పెద్దాపురం	నవంబరు 10	ట్రావెలర్సు బంగళా.

మద్రాసు జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు కుంభకోణం

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్: 4241
Grams: "UNIGEN"
పోస్టుబాక్సు: 1207.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras